జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, మే 15, 2024 పేజీలు : 5

### స్ట్రాంగ్ రూమ్‌లకు
## ఈవీఎం యంత్రాల తరలింపు పూర్తి



పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

5లో..

### హెల్త్ ప్రొఫైల్ ముందుకు
# సాగేనా?

- జిల్లాలో 3.47 లక్షల మందికి పూర్తయిన ఆరోగ్య పరీక్షలు
- పైలట్ ప్రాజెక్ట్ కింద సిరిసిల్ల, ములుగు జిల్లాలలో హెల్త్ ప్రొఫైల్
- అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వేములవాడలో ప్రారంభం
- ఇప్పటివరకు అందని డిజిటల్ హెల్త్ కార్డులు
- కాంగ్రెస్ పథకాన్ని కొనసాగిస్తుందా, కొత్త పథకం తెస్తుందా ?



వేములవాడ, మే 14, (ప్రజాజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం అరచేతిలోనే పూర్తి డిజిటల్ ఆరోగ్య సమాచారం కోసం ప్రతిష్టాత్మకంగా హెల్త్ ప్రొఫైల్ పథకంను ప్రవేశపెట్టింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో అప్పటి మంత్రి కే.తారక రామా రావు గత రెండు సంవత్సరాల క్రితం పైలట్ ప్రాజెక్ట్ కింద ఇట్టి పథకాన్ని ప్రారంభించారు. ఇంటింటా వైద్యబృందాలను పంపిం చి, పలు పరీక్షలు చేసి సమగ్ర సమాచారాన్ని సేకరించారు. తమకు కేటాయించిన ఈ-హెల్త్ ప్రొఫైల్ ఆన్లైన్లో సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. రాష్ట్రంలో రాజన్న సిరిసిల్ల, ములుగు జిల్లాలో పైలట్ ప్రాజెక్టులుగా తీసుకున్నారు. తదుపరి ప్రభుత్వం మారడంతో ఆ పథకం ముందుకు సాగ కుండా ఉంది. అయినప్పటికీ కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అందరికీ హెల్త్ కార్డులు ఇస్తామని ప్రకటించింది. ఇదిలావుంటే గతంలో చేసిన హెల్త్ ప్రొఫైల్ వివరాలను ఈ ప్రభుత్వం వాడుకుంటారా, మళ్లీ సర్వే చేయిస్తారో అనేది తెలియాల్సివుంది.

**బీఆర్ఎస్ హయాంలో మంత్రి కేటీఆర్ చేతులమీదుగా వేములవాడలో ప్రారంభం**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పైలట్ ప్రాజెక్ట్ కొంద ప్రారంభమైంది. 2022 మార్చి 5న వేములవాడలో మంత్రి కేటీఆర్ వేములవాడ వంద పడుకల ఆసుపత్రిలో పథకాన్ని ప్రారంభించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ తీసుకుని ఆరోగ్య సిబ్బంది జిల్లాలోని ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. ధీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించడం, క్యాన్సర్ వంటి రోగాలను ప్రాథమిక దశలోనే గుర్తించడంరక్తహీనతకు తగిన వైద్యం అందించడం, ఆన్లైన్లో సమగ్రంగా

మిగతా 2లో..



### అందరి సహకారంతో
## ప్రశాంతంగా ఎన్నికలు

- పోలింగ్ 72.54 శాతం నమోదు
- గతంలో కంటే 3.24 పోలింగ్ శాతం అధికం
- కలెక్టర్ పమేలా సత్పతి
- ఎస్ఆర్ఆర్ కాలేజ్ లో పోలింగ్ ప్రక్రియ పై సమీక్ష
- ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా హాజరు

2లో..

## బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ..

- డు పార్టీలకి ప్రజలు
- కర్రు కాల్చివాత పెట్టడం ఖాయం
- రెండు పార్టీల కంటే మాకే ఎక్కువ సీట్లు వస్తాయి
- దేశ రాజకీయాలను శాసించేది ప్రాంతీయ పార్టీలే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, మే 14, (ప్రజా జ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలకు రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని, రెండు పార్టీల కంటే తామే అత్యధిక సీట్లు గెలుస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తమపై కుట్రలు, కుతంత్రాలు చేసిన క్రమంలో పరావం పాలైన, పార్లమెంటు ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలను గింగిరాలు కొట్టించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం,

మిగతా 2లో..



### స్ట్రాంగ్ రూమ్స్ వద్ద
## మూడంచెల భద్రతా వ్యవస్థ

**స్ట్రాంగ్ రూమ్స్ వద్ద అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి**
**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 14: రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి పోలింగ్ బూత్ దగ్గర పోలీసు శాఖ తరుపున కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని, ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉంది అని, ఈవిఎం ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెద్దపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గల ఈవిఎంల భద్రత కోసం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, పన్నూర్, రామగిరి మండలంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ , మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గంల ఈవిఎంల భద్రత కోసం

మిగతా 2లో..

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి..
ఐజా ఇంజనీరింగ్ కళాశాల, ముల్కల, మంచిర్యాల స్ట్రాంగ్ రూమ్స్ ను సందర్శించి భద్రత ఏర్పాట్లు లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి అధికారులకు సూచనలు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ... ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచాం. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు., ఈ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసీపీ పర్యవేక్షణ లో ఒక సీఐలు, ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బందితో 24x7 విధులు నిర్వహిస్తున్నారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, ఎస్ఐ లు ఉన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతరం నిఘా

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**స్ట్రాంగ్ రూమ్ ల్లో ఈవీఎంలను భద్రపరిచిన అధికారులు**
**ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా**

ప్రజాజ్యోతి,కరీంనగర్,బ్యూరో: ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత కోసం నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే కరీంనగర్, చొప్పదండి మానకొండూర్, హుజురాబాద్ హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ కళాశాలకు సోమవారం అర్ధరాత్రి వరకు చేరుకున్నాయి. పటిష్టమైన భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో అధికారులు ఈవీఎంలను తరలించారు. మంగళవారం ఉదయం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు. స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పరిశీలించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేరు వేరు స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. రూమ్ లకు సిబ్బంది తాళాలు వేసి సీల్ వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా నిరంతరం నిఘా ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు రామ్మూర్తి, ఏసీపీలు సతీష్ బాబు శ్రీనివాస్ జీ, రాజకీయ పార్టీల నాయకులు సత్తినేని శ్రీనివాస్, మదుపు మోహన్, ఎస్కే సిరాజ్ హుస్సేన్, కొమురయ్య, బండ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# అందరి సహకారంతో ప్రశాంతంగా ఎన్నికలు

కరీంనగర్, మే 14, (ప్రజాజ్యోతి): అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజలు అందరి సహకారంతో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ అంతా స్మూత్ గా నిబంధనల ప్రకారం సాగిందని తెలిపారు. మంగళవారం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఎన్నికల సాధారణ పరిశీలకులు, అధికారి అమిత్ కటారియా పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ పోలింగ్ ప్రక్రియపై సమీక్ష, స్కూటినీ నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ, ఈవీఎంల అంశంలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. ఎలాంటి అనుమానాలు ఉన్న తాము నివృత్తి చేస్తామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి కావడం సంతోషం కలిగిందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 72 54 శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఈసారి 3.24 పోలింగ్ శాతం అధికంగా నమోదయిందని చెప్పారు. ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం వల్లే ఈసారి కొంత పోలింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజ కవర్గంలో మొత్తం ఓటర్లు 3,67,353 మంది ఓటర్లు ఉండగా 2,22,296 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ శాతం 60.51 నమోదయిందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో 2,33,546 మంది ఓటర్లు ఉండగా, 1,76,001 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ శాతం 75.36 నమోదయిందని చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో 2,26,188 మంది ఓటర్లు ఉండగా, 1,68,373 మంది ఓటు హక్కు వినియోగించుకున్నా రని, 74.44 పోలింగ్ శాతం నమోదయిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,46,547 మంది ఓటర్లు ఉండగా, 1,85,573 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారని 75.27 పోలింగ్ శాతం నమోదు అయిందని చెప్పారు. మానకొండూర్ నియోజకవర్గంలో 2,25,386 మంది ఓటర్లు ఉండగా 1,75,228 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని 77.75 శాతం పోలింగ్ నమోదయిందని వివరించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 2,50,429 మంది ఓటర్లు ఉండగా 1,84,858 మంది ఓటు హక్కు వినియోగించుకున్నా రని 73.82 శాతం పోలింగ్ నమోదయిందని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 2,47,701 మంది ఓటర్లు ఉండగా 1,91,361 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, 77.25 పోలింగ్ శాతం నమోదు అయిందని వివరించారు. పార్లమెంటు పరిధిలో చూసుకుంటే మొత్తం పోలింగ్ శాతం 72.54 నమోదయిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో చూసుకుంటే మానకొండూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 77.75 పోలింగ్ శాతం నమోదయిందని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గంలో గతంలో కంటే ఈసారి కొంతవరకు పోలింగ్ శాతం పెరిగిందని వివరించారు. పోలింగ్



ప్రక్రియ అంతా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. ఎక్కడా ఎలాంటి తప్పిదాలు జరగకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. ఇది అందరి సహకారం వల్లే సాధ్యమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది ప్రజలు రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా అధికారులు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశార ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, రాజకీయ పార్టీల నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, మదుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, రాజేందర్ రావ్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ ప్రొఫైల్ ముందుకు సాగేనా?

మొదటిపేజీ తరువాయి..
నమోదు చేయడం ప్రధాన లక్ష్యంగా సిబ్బంది పని చేశారు. 18 యేళ్లు నిండిన ప్రతి ఒక్కరికి రక్తం నమూనాలు సేకరించి 30 రకాల పరీక్షలు నిర్వహించారు. వారికి ఆరోగ్య సమగ్ర సమాచార నివేధికహెల్త్ ప్రొఫైల్) కార్డులను సిద్ధం చేసేందుకు పరీక్షలు చేశారు. ఇందుకోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో రక్త నమూనాలను పరీక్షించేందుకు టీ డయాగ్నోస్టిక్ కేంద్రాన్ని ప్రారంభించారురూ.27 కోట్లతో అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకవచ్చారు. మిషన్ మోడ్లో వేగవంతంగా ఇంటింటా తిరిగి నమూనాలు సేకరించారు. షుగర్బీపీరక్తపరీక్షలుతదితర 30 రకాల పరీక్షలు చేశారుఅవసరమున్నవారికి ఇంటివద్ద, మరికొందరికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందించారు.

### కాంగ్రెస్ పథకాన్ని కొనసాగిస్తుందా, కొత్త పథకం తెస్తుందా ?

కాంగ్రెస్ పథకాన్ని కొనసాగిస్తుందా, కొత్త పథకం తెస్తుందా అనే సందిగ్ధత నెలకొంది. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ లక్ష్యంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారం డిజిటలైజేషన్ చేసి, ఆరోగ్య వివరాలను సమగ్రంగా పొందుపరచడంతో పాటు ధీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులను, అంటు రోగాలను గుర్తించి ఆయా వివరాలను వారి ఆధార్కార్డు వివరాలతో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్లో వ్యక్తిగత గుర్తింపు నంబర్ తో నమోదు చేయడం ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం. తద్వారా ఆయా వ్యక్తులు ఆసుపత్రులకు వెళ్లినప్పుడు లేదా అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో వారికి అన్ని రకాల వైద్యపరీక్షలు చేయకుండా వారి డిజిటల్ హెల్త్కేర్డుల్లో ఆ వ్యక్తి యొక్క సమగ్ర ఆరోగ్య సమాచారాన్ని వెంటనే తెలుసుకుని వారికి కావాల్సిన వైద్యం అత్యంత వేగంగా అందించేందుకు వీలవుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లో 203 బృందాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో 92శాతం హెల్త్ ప్రొఫైల సర్వే పూర్తి చేశారు. ఇప్పటివరకు ఎవరికూడా డిజిటల్ హెల్త్కార్డులు అందించలేదు. రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా. ఇంతకంటే మెరుగైన పథకాన్ని తీసుకవస్తుందోనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేస్తాం

**జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు**

హెల్త్ ప్రొఫైల్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుకు తీసుకెళ్తామని జిల్లా వైద్యాధికారి సుమన్ మొహర్ రావు అన్నారు. జిల్లాలో హెల్త్ ప్రొఫైల్ మిషన్మోడ్లో వేగవంతంగా పూర్తి చేశాం అని, ఆ వివరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేస్తాం అని, ఇప్పటి వరకు 3.47 లక్షల మందికి పరీక్షలు చేశామన్నారు. వారి హెల్త్ ప్రొఫైల్ సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

### రాజన్న సిరిసిల్లలో పొందు పరిచిన హెల్త్ ప్రొఫైల్ వివరాలు

హెల్త్ ప్రొఫైల్ కోసం 203 బృందాలు జిల్లాలో 255 గ్రామాలలో, 02 మున్సిపల్ ప్రాంతాలలో, 18 ప్రభుత్వ ఆసుపత్రులలో సర్వేలు చేపట్టి, ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేశాయి. కాగా 3,47,565 మందికి సర్వే పూర్తి చేశారు

# బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ..

మొదటిపేజీ తరువాయి..
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు, కుతంత్రాలను పన్ని కేసులు పెట్టి భయపెట్టిన అద్భుతంగా పనిచేసి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ముచ్చెమటలు పట్టించారని మండిపడ్డారు. కెసిఆర్ చేపట్టిన పోరుబాట, బస్సు యాత్ర కార్యక్రమాలు మలుపు తిప్పాయని, ఏ జిల్లాకు వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. అధికారంలోకి వచ్చే ఐదు నెలలైనా కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని, ఎన్నికల్లో రైతులు, మహిళలు, వృద్ధులతో పాటు అన్ని వర్గాలు కాంగ్రెస్ పార్టీపై విముఖత చూపించాయని స్పష్టం చేశారు. కొత్త జిల్లాలను తొలగించాలని చూస్తూ, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఢిల్లీలో కుస్తీ గల్లీలో దోస్తీ అన్న చందంగా కొన్ని చోట్ల బలహీనమైన డమ్మీ అభ్యర్థులను పెట్టి, బిజెపి గెలుపుకు రేవంత్ రెడ్డి కష్టపడ్డాడన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్యారాషూట్ లీడర్లను దింపారని, ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బలమైన అభ్యర్థులను పెట్టామని, రాష్ట్రంలో రెండు పార్టీల కంటే తామే ఎక్కువ లోక్ సభ సీట్లు గెలుచుకుంటామన్నారు. దేశంలో ఎన్డిఏ, ఇండియా రెండు కూటమిలకు స్పష్టమైన మెజారిటీ రాదని, ప్రాంతీయ పార్టీలే దేశ రాజకీయాలను శాసిస్తాయని జోష్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు బలమైన పార్టీ అని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారని, ఈనాడు ఆనాడు బిఆర్ఎస్సే తెలంగాణకు శక్తిని అన్నారు. తమ పార్టీ నుండి కొంత మందిని గుంజుకున్నా, పార్లమెంటు ఎన్నికల్లో మళ్ళీ పుంజుకున్నామని కార్యకర్తల కష్టం స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ జింధం కళ, టెస్కాబ్ ఛైర్మెన్ కొండూరు రవీందర్ రావు, సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు చక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో:మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామం దన్వాడలో శ్రీదత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవం లో పాల్గొనడానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కరీంనగర్ మీదుగా మంథని వెళ్తున్న క్రమంలో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బైపాస్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,బొబ్బిలి విక్టర్,కుర్ర పోచయ్య,పొరండ్ల రమేష్,దిలీప్ కుమార్,నాగుల సతీష్,కొట్టే ప్రభాకర్,దీకొండ శేఖర్,ఖలీల్,సతీష్ రావు,కూడలి శిరీష్,ఉప్పరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో మానేరు విద్యార్థుల జయకేతనం

ప్రజాజ్యోతి –కరీంనగర్ టౌన్:సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో కరీంనగర్విద్యార్థులు అత్యుత్తమ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులుపద్మనగర్ లోని మానేరు సెంట్రల్ స్కూల్ (సీబీఎస్ ఈ)కు చెందిన మార్కులను కైవసం చేసుకుని జయకేతనం ఎగుర వేశారని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 99 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. మొత్తం 500 మార్కులకు వై. హర్షవర్ధన్ 480 మార్కులు సాధించి 96 శాతం మార్కులతో సత్తా చాటినట్లు తెలిపారు. వి. శ్రీజయ 461 మార్కులు, కాజల్ కున్ వార్ 454 మార్కులు, జి.హర్షిని 438 మార్కులు, కె.శ్రీఅక్షర 428 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. అలాగే సబ్జెక్టులలో పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యధికంగా సాంఘీక శాస్త్రంలో 99 మార్కులు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లలో 96 మార్కులు, సామాన్య శాస్త్రంలో 95 మార్కులు, గణితంలో 88 మార్కులు, ఐటీలో 99 మార్కులు సాధించినట్లు తెలిపారు.ఇటీవల వెల్లడైన పదో తరగతి ఫలితాల్లో అద్వితీయ జీపీఏ లతో పాటు ఆల్ ఇండియా సేమ్స్ ఒలంపియాడ్లో జాతీయ స్థాయిలో ర్యాంకులను కైవసం చేసుకొని దేశ వ్యాప్తంగా మానేరు విద్యార్థులు ప్రభంజనం సూచించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం సీబీఎస్ఈ, స్టేట్ బోర్డు పరీక్షలలో విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలుస్తుండడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల మానేరు విద్యాసంస్థల డైరెక్టర్లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్

మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంగళవారం సన్మానించారు. మంత్రి శ్రీధర్ బాబు స్వంత గ్రామమైన కాటారం మండలం ధన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.





# కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైన స్వర్ణోత్సవ వేడుకలు


**మూడు రోజులపాటు ఉత్సవాలు**
**దేశంలో 731 కెవికె కేంద్రాలు**
**తెలంగాణ లో అదనంగా 15 కెవికె లు**
**కెవికె ప్రధాన శాస్త్రవేత్త డా వెంకటేశ్వర్ రావు**






జమ్మికుంట, మే14( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం లో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి..దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని 21 మార్చి1974న ఏర్పాటు చేశారని జమ్మికుంట కెవికె ప్రధాన శాస్త్రవేత్త డా వెంకటేశ్వర్ రావు తెలిపారు..50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున కర్టెన్ రేజర్ ప్రోగ్రాం ద్వారా పాండిచ్చేరిలో ఈ స్వర్ణోత్సవాలు ప్రారంభిం జరిగిందని అన్నారు.. జమ్మికుంట పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్ర స్వర్ణోత్సవ వేడుకలు మూడు రోజులు14,15,16 తేదీలలో నిర్వహించారు.. ఈ సందర్భంగా కెవికె ప్రధాన శాస్త్రవేత్త డా వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రతి జిల్లాలోని రైతులు ఆర్థిక స్థిరత్వన్ని ఏర్పరుచుకునే విధంగా వివిధ వ్యవసాయ అనుబంధ రంగాలతో స్వచ్ఛంద సంస్థలలో కలిసి కెవికెలు పనిచేస్తూ రైతులకి, గ్రామీణ యువతీ, యువకులకు వ్యవసాయంలో మార్పులని వివిధ సాంకేతికతలపై అవగాహన కల్పిస్తూ, స్వయం ఉపాధి పొందే మార్గాలను సూచిస్తూ ముందుకు సాగుతున్నాయని , దేశ వ్యాప్తంగా మొత్తం 731 కెవికే లు పనిచేస్తున్నాయని అన్నారు.. ప్రస్తుతం తెలంగాణ లో ఉన్న 16 కెవికె లకు అదనంగా నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో కూడా మరొక 15 కెవికె లను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇచ్చిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో విశ్రాంత విస్తరణ సహాయ సంచాలకులు డా.చేరాలు మాట్లాడుతూ రైతులకు పరిశోధన సంస్థల వారధి గా ఉంటూ రైతుల బాగోగుల అర్థం చేసుకుని వారికోసం ప్రణాళికలు సిద్ధం చేసి రైతులకోసం కెవికె లు అహర్నిశలు పనిచేస్తున్నాయని, వివిధ సలహాల కోసం, సమాచారం కోసం రైతులు కెవికె ను సందర్శించాలని, వ్యవసాయంలో వచ్చే సమస్యలకు పరిష్కారం తెలుసుకోవాలని తెలిపారు...ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, కెవికె శాస్త్రవేత్తలు, జమ్మికుంట ఎఫ్ పి ఓ రైతులు 90 వరకు హాజరయ్యారు..

# సీబీఎస్ఈ 10వ, 12వ తరగతి ఫలితాలలో "పారమిత ప్రభంజనం"




ప్రజాజ్యోతి,కరీంనగర్: సీబీఎస్ఈ విడుదల చేసిన 10వ. 12వ తరగతి ఫలితాలలో పారమిత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, అద్భుత విజయాలను సాధించినారు. పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10 వతరగతిలో 100 శాతం ఉత్తీర్ణత 12వ తరగతి పీసీ ఎమ్ , పీసీబీ ఫలితాలలో కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు .10వ తరగతి ఫలితాల్లో మన్హా మెహ్వాష్ 97.47 అగ్రగామిగా నిలిచింది. లక్ష్మి హసిని 95.6శాతం. నందన్ ప్రణవ్ 95.2 శాతం, స్ఫూర్తి 95 శాతం ఆశిష్ 94.6శాతం.. లు తర్వాతి స్థానాల్లో నిలచారు. 46శాతం, విద్యార్థులు 80శాతం. కంటే ఎక్కువ మార్కులు సాధించారు. కాగా 12వ తరగతిలో ఎంపీసీ లో గట్టు మనస్విని 94శాతం. అగ్రస్థానంలో నిలిచారు నిర్మల కృష్ణ తేజ 91శాతం. దేశీని సహర్ష 90శాతం.తో తర్వాత స్థానాల్లో నిలుచారు. బైపీసీలో బొమ్మడి శివ 95 శాతం తో అగ్రగామిగా నిలవగా అయాన్ 91 శాతంతో , బిఈఏ లో శ్రేష్ట 82 శాతం తో తర్వాత స్థానాలలో నిలిచారు. 10 ,12వ తరగతిలో విద్యార్థులు సాధించిన విజయాలు వారి కృషికి నిదర్శనమని ఇందుకు ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని విద్యార్థులను పాఠశాలల అధినేత ఇ. ప్రసాదరావు అభినందించారు. వారికి మద్దతునిచ్చిన ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, ఉపాధ్యాయులను మరియు సమన్వయకర్తలను అభినందించారు. పాఠశాల విద్యార్థుల విజయానికి గర్వపడుతున్నామని, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పాఠశాల మూలమని కొనియాడారు.

# కరీంనగర్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ దే

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు**
**ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు**



కరీంనగర్, మే 14, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు 20-20 మ్యాచ్ ల ఉన్నాయని, ఈ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. బండి సంజయ్ ఎన్ని డ్రామాలు చేసిన విజయం కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకొని పనిచేయడం జరిగిందన్నారు. నాకు టికెట్ కేటాయించే సమయానికి సమయం చాలా తక్కువగా ఉండే,15 రోజులలో రోడ్ షోల ద్వారా కార్నర్, మీటింగ్ల ద్వారా సుమారు 15 లక్షల మందిని కలవడం జరిగిందన్నారు. హుజురాబాద్, సిరిసిల్లలో జరిగిన రేవంత్ రెడ్డి జనం జాతర సభలు విజయవంతం అయినప్పటికీని, కరీంనగర్లో చేపట్టిన జన జాతర సభకు ప్రకృతి అనుకూలించక రేవంత్ రెడ్డి రాలేకపోవడం జరిగిందన్నారు. 70 వేల మందితో చరిత్రలో నిలిచిపోయే విధంగా కరీంనగర్లో రోడ్ షో చేపట్టినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకవెళ్లడంలో విజయం సాధించినట్లు పేర్కొన్నారు. నాకు ఓటు వేసిన ఓటర్ మహాశయులకు, పార్టీ క్యాడర్ కు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కోడూరు సత్యనారాయణ గౌడ్, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి ,నడిపెల్లి అశోక్ రావు , నరసింగరావు, శ్రావణ్ నాయక్, దిండిగాల మధు, చింతల కిషన్, భాస్కర్ నాయక్, కుంభాల రాజ్ కుమార్, ఎస్. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

వేములవాడ, మే 14, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో చెక్కపెల్లి బస్టాండులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాదిగ జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ నాయకుడు, విద్యార్థులను ఏకతాటిపైకి తెచ్చి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ రాష్ట్ర మొదటి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా, తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉండడం హర్షించదగ్గ విషయమని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. పిడమర్తి రవి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యర్శి గుడిసె పవన్, వైస్ ప్రెసిడెంట్ లింగాల సుధాకర్, జింక శ్రీధర్, గుడిసె కరుణాకర్ గుడిసె ప్రభాకర్, నేదురు రమేష్, అజయ్, కార్తీక్, కళ్యాణ్, నరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.






## కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మెట్ పల్లి ప్రతినిధి మే 14 ( ప్రజా జ్యోతి ) : మూడు నూతన చట్టసవరణ బిల్లులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ కె. పావని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ, గత సంవత్సరం భారత పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సన్నిహిత బిల్లు, భారతీయ సాక్ష్య బిల్లు మరియు నాగరిక్ సురక్షా సన్నిహిత బిల్లులపై న్యాయధికారులు, న్యాయవాదులతో పాటు ప్రజలు కక్షిదారులు కూడా అధ్యయనం చేసి, అవగాహన పెంచుకోవాల్సి ఉందన్నారు. ఈ సదస్సులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు ఎల్ముల రాంబాబు న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి, మగ్గిడి వెంకట నర్సయ్య, కోట రాజారెడ్డి, జేడీ సుధాకర్, పసునూరి శ్రీనివాస్, హరిభూషన్, నర్సయ్య, కోల అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగారం దుర్వేషావలి దర్గాను దర్శించుకున్న సిరిసిల్ల శాసన సభ్యులు కెటిఆర్

### కెటిఆర్ చే ప్రత్యేక పూజలు



ఎల్లారెడ్డిపేట మే 14 ; ప్రజా జ్యోతి : ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో గల దుర్వేషావలి దర్గా ను సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ మంగళవారం మధ్యాహ్నం దర్శించుకున్నారు, ఈ సందర్భంగా నిర్వాహకులు షేక్ అజీజ్ బాయి ఆధ్వర్యంలో సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ కు ఘనస్వాగతం పలికారు , అనంతరం కేటీఆర్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం దర్గాపై పువ్వులు చాదర్ కప్పారు, ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆగయ్య , సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణ హరి , బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె సుభాష్ , సింగారం మాజీ సర్పంచ్ నర్సాగౌడ్ , వాస రవేణి దేవరాజు, స్వామి గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, తదితరులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ,

## డిప్యూటీ సిఎంకు ఘన స్వాగతం పలికిన శ్రీను బాబు

మంథని, మే (ప్రజా జ్యోతి) : కాటారం మండలం ధన్వాడలో శ్రీ దత్తాత్రేయ, శివపార్వతి,గణపతి, ఆదిత్య నందికేశ్వర భక్తాంజనేయ ఆలయ మూడొవ వార్షికోత్సవ కార్యక్రమానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు, మంథని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ, ఎంపిపి కొండ శంకర్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాలయ్య, మండల శాఖ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పై ఈసీకి పిర్యాదు

కరీంనగర్, మే 14, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పై కార్పొరేటర్ ఆకుల పద్మ మంగళవారం ఈసీకి పిర్యాదు చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీకి మెమో జారీ చేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మోహంటీ కమిషనరేట్ పరిధిలో ఎకనామిక్ అఫెన్స్ వింగ్ని స్థాపించి, ప్రతీ సోమవారం తానే స్వ యంగా కంప్లైంట్స్ తీసుకుంటూ ఉండగా, ఈ వింగ్ లో ఎక్కువగా భూ వివాదాలకు సంబంధించినవే ఉన్నాయని, ఇలా కొన్ని వేల కంప్లైంట్స్ వచ్చినప్పటికీ, కేవలం రాజకీయ నాయకుల ఇన్వాల్వమెంట్ ఉన్న వాటినే ఎక్కువగా టార్గెట్ చేస్తూ వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని పద్మ పేర్కొన్నారు. ఇందులో భాగంగా మార్చి 26న నా భర్త మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి తన క్యాడర్ ను సమాయత్తం చేస్తున్న సమయంలో అదే వింగ్ లో పనిచేస్తున్న ఒక మహిళా ఏసీపీ అధికారిని ఒక భూమి సెటిల్మెంట్ విషయంలో నా భర్త లొంగని కారణంగా పోలీసులు తనపై అక్రమంగా కేసులు పెట్టి అరెస్ట్ చేసి జైల్ కు పంపించారని తెలిపారు. ఆ కేసులో నా భర్త ఎలాంటి నకిలీ పత్రాలు సృష్టించి గాని, లేక ఒ కే భూమిని ఇరువురికి డబుల్ రిజిస్ట్రేషన్ చేసి గానీ, ఎవ్వ రినీ మోసం చేయలేదన్నారు. కావాలని అతడిని టార్గెట్ చేసి 11 నెలల క్రితం నమోదు అయిన ఎఫ్ఐఆర్ ను తిరిగి ఆల్టర్ చేసి అప్పటికే ఉన్న సెక్షన్లకు అదనంగా ఫోర్జరీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్స్ పెట్టి అరెస్ట్ చేసి, సమాజంలో కులంపేరుతో అణచి వేయబడిన వారికి రక్షణ కోసం రాజ్యాంగంలోని విలువైన ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ లాంటి సెక్షన్లను పోలీసులు తమ ఇష్టానికి వాడు కుంటూ వాటిని నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. మో డల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న సమయంలో కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎకనామిక్స్ అఫెన్స్ వింగ్ రాజకీయ నాయకుల అరెస్ట్ పేరుతో తమ వ్యక్తిగత ప్రతిష్ఠ పెంచుకుంటూ జి ల్లాలో రాజకీయ వాతావరణాన్ని ప్రభావితం చేశారని, ఇలా ఎన్నో అక్రమ కేసులు పెట్టినప్పటికీ ఈ ఒక్క కేసు పూర్వాపరాలు పరిశీలించి, మాకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్స్ కమీషనర్ ను పిర్యాదులో కోరారు. దీనిపై రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ ఈ విషయంపై కరీంనగర్ కమిషనరేట్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర డీజీపీకి మెమో జారీ చేసారు. త్వరలో మాకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి, ప్రజాపాలనలో పోలీసులు తప్పుడు కేసులతో మరెవరికీ అన్యాయం చేయకుండా చూడాలని పద్మ కోరారు.

# పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు

### పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -14:మే 13న సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 67.87 శాతం పోలింగ్ నమోదు అయినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 57 వేల 192 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 83 వేల 482 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని 71.34 శాతం ఓటింగ్ నమోదు అయిందని, అలాగే రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 19 వేల 723 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 35 వేల 330 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 61.59 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 39 వేల 699 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 67 వేల 750 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 69.98 శాతం పోలింగ్ నమోదు అయిందని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 2 లక్షల 30 వేల 786 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 258 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, 73.34 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక లక్షా 93 వేల 778 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 32 వేల 787 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 68.53 శాతం , బెల్లంపల్లి



అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఒక లక్షా 76 వేల 514 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 25 వేల 255 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 70.96 శాతం, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2 లక్షల 78 వేల 738 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 69 వేల 591 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 60.84 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల పరిధిలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు ఉండగా, సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో 10 లక్షల 83 వేల 453 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 67.87 శాతం పోలింగ్ నమోదైందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నాగైలేశ్వర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే-14:2024-25 విద్యా సంవత్సరమునకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వారిచే కార్పొరేట్ కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నాగైలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మార్చిలో 10వ తరగతి పరీక్షల్లో 7.0 జిపిఏ కంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సీ,ఎస్టీ, బి.సి,ఇ.బి.సి, మైనార్టీ, డిజేబుల్డ్ గ్రామీణ ప్రాంత



విద్యార్థులు www.telanganaepass.cgg.gov.in లో మే 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ, ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వవసతి గృహాలు, కెజిబివి పాఠశాలలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, నవోదయ, ఆదర్శ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు అని, అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా గడిచిన ఏడు సంవత్సరముల స్టడీ సర్టిఫికెట్స్, మీ సేవా నుండి పొందిన కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, 10వ తరగతి మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డులను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకము నందు ఉత్తీర్ణులైన విద్యార్థులు సిబియస్ఇ ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని, వారి ఎస్.ఎస్.సి., ఇతర వివరాలను కార్యాలయం పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం లోని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు సంప్రదించి ఆన్లైన్(ఈ-పాస్ వెబ్సైట్) వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఎన్నికల పత్రాల పరిశీలన



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -14:లోక్ సభ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావిష్ గుప్తాతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్

### పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



సంబంధించిన పత్రాలను పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రశాంతం గా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఈవీఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ లకు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారి జె. అరుణశ్రీ, దివాకర, వి.హనుమా నాయక్, బి.గంగయ్య, చంద్రకళ, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వంతో స్పందించండి మణికి ప్రాణం పోయండి



మంథని, మే (ప్రజా జ్యోతి) : మంథనికి చెందిన కొల్లూరి సాయిమణితేజ లద్నాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గత 15 రోజులుగా కరీంనగర్ లోని అరోగ్య ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతూ చికిత్స పొందుతున్నాడు. ఒక్కగానొక్క కొడుకు ఎలాగైనా బతికించుకోవాలనే కడుపుతీపి తపనతో రోజు రూ.50 వేలకు పైగా ఖర్చుతో తల్లిదండ్రులు రాజేశ్వరి– సమ్మయ్య ఇప్పటి వరకు తమకు ఉన్నదంతా ఊడ్చి పెట్టారు. మరో 15 రోజులు ఇలానే ఖర్చుతో కూడిన వైద్యం చేస్తేనే మణి తల్లిదండ్రులకు దక్కే అవకాశం ఉంది. చేతిలో చిలిగవ్వ లేదనే చింతతో కొడుకును ఎలా బతికించుకోవాలో అర్థం కాని నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ తల్లిదండ్రులు దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.

## ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే 14:మంథని పర్యటనలో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, మల్లు భట్టి విక్రమార్క వస్తున్న సందర్భంగాపెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ అయ్యప్ప గుడి వద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తి



పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి,) మే -14:స్ట్రాంగ్ రూమ్ లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు ప్రక్రియను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మంథని, పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు జే. అరుణశ్రీ, దివాకర, బి. గంగయ్య, వి.హనుమా నాయక్, ఏ.సి.పి.లు, సి.ఐలు, మంథని ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి తూము రవీందర్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైపే ప్రజల ఆసక్తి

**పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ దే**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**




ఎల్లారెడ్డిపేట, మే 14, (ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికలు తమకు సెమీఫైనల్ గెలుపైతే పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఫైనల్ లో గెలుపు తమదేనని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీ వాళ్లు డబ్బులు ఇస్తే డబ్బులు తీసుకొని మద్యం ఇస్తే మద్యం తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చెప్పినట్టే అసెంబ్లీ ఎన్నికలు తమకు సెమీఫైనల్ గా గెలుపైతే, పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఫైనల్ లో గెలుపు తమదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 25 రోజులనుంచి ప్రతి ఓటర్ దగ్గరికి 25 సార్లు వెళ్లారని, దీంతో బిఆర్ఎస్ పార్టీకీ భయం పుట్టి ఓటర్లకు డబ్బు లు పంచి ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా కష్టపడ్డరని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పంచిన డబ్బులు తీసుకున్నరని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇకముందు కూడా డబ్బు ప్రలోభలకు ప్రజలు లొంగరని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీలకు డిపాజిట్ దక్కకుండా చేస్తారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ఎన్నికలలో కూడా డబ్బులు పంపిణీ చేయడం, పార్లమెంటు ఎన్నికలలో డబ్బులు పంపిణీ చేయడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అప్పుడు సంపాదించుకున్న డబ్బులు ఇప్పుడు ప్రజలకు పంపిణీ చేస్తున్నారనీ అందరికీ తెలుసునన్నారు. ఈ విషయాన్ని మేము కూడా ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఓటర్లు కాంగ్రెస్ పార్టీ కే ఓటేశారన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాగా కష్టపడి పనిచేశారని ఆయన అన్నారు. మా కార్యకర్తలు, నాయకులు ఒక్క పైసా ఆశించకుండా నిస్వార్ధంగా పనిచేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కొన్ని పార్టీలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా నిస్వార్ధంగా అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఓటర్ మహాశయులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావుకు తీర్పునిచ్చారని, గెలిపిస్తున్నారని మేము భావిస్తున్నామన్నారు. స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎంపీటీసీ వార్డు మెంబర్ ల ఎన్నికలు కూడా నెల రోజుల్లో జరగబోతాయని, దానికి కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని, ప్రజలతో మమేకమై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులుగా పోటీ చేయడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వి సమావేశంలో స్థానిక సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి , పందిల్ల లింగం గౌడు , వంగ గిరిధర్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు బానోతు రాజు నాయక్, బిసి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గుండాడి రామ్ రెడ్డి , సింగిల్ విండ్ ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ , మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య , మాజీ ఎంపీటీసీ సభ్యులు నేవూరి రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు రాములు , గంటా బుచ్చా గౌడ్ బండారి బాల్ రెడ్డి , నంది కిషన్ గొల్ల కురుమ యాదవ సంఘం ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాల అధ్యక్షుడు మెండే శ్రీనివాస్ యాదవ్ సోషల్ మీడియా ప్రతినిధి బిపేట రాజ్ కుమార్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## సి.బి.యస్.ఇ 10వ తరగతి,12వ తరగతి ఫలితాల్లో

# అత్యుత్తమ మార్కులతో అల్ఫోర్స్ జయకేతనం

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో : సి.బి.యస్.ఇ ప్రకటించిన 10,12వ తరగతి ఫలితాల్లో ఆల్ఫోర్స్ కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం చాలా గొప్ప విషయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల విజయోత్సవ సభకు ముఖ్య అతిధిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్ఫోర్స్ సి.బి.యస్.ఇ 10వ తరగతితో పాటు 12వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినదని హర్షం వ్యక్తం చేస్తు విద్యార్థులు అత్యుమ మార్కులను సాధించారని తెలిపారు. చక్కటి ప్రణాళికలతో నిరంతర పర్యావేక్షణతో విద్యార్థులకు పలు దశల్లో పలు పరిక్షలు నిర్వహించి అంశాలలో పట్టు సాధించే విధంగా చేశామని అందుకు ఫలితంగా సి.బి.యస్.ఇ ఫలితల్లో పైచేయి సాధించడమే అని పేర్కొన్నారు.

**10వ తరగతి ఫలితాలు**

వి.శ్రేయాష్ రెడ్డి, జె. చైత్ర 500 మార్కులకు 493 మార్కులు సాధించి 98.6 శాతం తో అగ్రస్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఎ. అక్షయ 487 మార్కులు, ఎం. లక్ష్మి నంయుక్త 487 మార్కులు, 97.4 శాతం, జి. సహస్ర, డి. రుత్విక్, జి. లాన్యశ్రీ 486 మార్కులు 97.2 శాతం, జె. నరయు, టి. స్వరజ్ఞ 485 మార్కులు 97 శాతం, తదితర విద్యార్థులు చాలా ప్రశంసనీయు మార్కులు సాధించడం చాలా అభినందనీయమన్నారు .219 మంది విద్యార్థులకు గాను 89 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించారని 100 శాతం ఉత్తీర్ణత సాధించినదని చెప్పారు.

**12వ తరగతి ఫలితాలు**

యన్. హేమంత్ 483 మార్కులు సాధించి 96.6 శాతం తో అగ్రస్థానం, సుబోద్ చౌదరి 476 మార్కులు 95.2 శాతం, సాయి మంజునాథ్ రెడ్డి 476 మార్కులు 95.2 శాతం, జి. లహరి 476 మార్కులు 95.2 శాతం, వి. శ్రీముఖి 472 మార్కులు 94.4 శాతం సాధించారని తెలిపారు. 12 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేస్తు 100శాతం. ఉతీర్ణత సాధించడం గొప్పనైనదని చెప్పారు.అద్భుత విజయాలకై ఎల్లవేళల కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విజేతలందరికి పుష్పగుచ్చాలని అందజేసి భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

